# పూరకం

ఇంకిపోయిన నదిని లేచిరమ్మని కోరకు

రాలిపోయిన నవ్వులను తిరిగి జీవించమని కోరకు

ఏదో చప్పరిస్తూ. . ఏ తీపి మిఠాయినో గుర్తుచేసుకోకు. .

బావిలో కదిలే ప్రతిబింబాలను చిత్రించకు

పాత ఉత్తరాలు. . చెరిగిన పాదముద్రలు. . స్పర్శించకు

తుఫాను గాలికి కూలిన పక్షిగూళ్ళు. . చితికిన గుడ్లు

బాధను పాటగా అనువదించకు. .

జారేనేల మీద మోపిన పాదం. . వారించకు

వేణువులో వాయువు. . ఏకాంతం . . భంగం చేయకు

మూసుకొనే సాయంత్ర నేత్రం. . తెరువకు

పరచుకొన్న ఛాయలు తవ్వి పెకలించకు

వాయిద్యం కోసం వెదుకకు

నీలో నీవు నర్తించకు

16.04.92